# జమీన్ రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 59 సంచిక: 42
21-10-1988
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు — మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి


# జనవరిలో శాసన సభ రద్దు?

## తమిళనాడుతోపాటు మనకూ ఎన్నికలు జరిపే తలంపు!

తమిళనాడుతోపాటు మనరాష్ట్ర శాసన సభకూ ఎన్నికలు జరుగుతాయా? ముఖ్య మంత్రి ఎన్. టి. రామారావు ఈ విష యమై ఒక స్థిర నిర్ణయానికి వచ్చినట్లు వదంతులు వ్యాపిస్తున్నాయి. తెలుగుదేశం వారుతేకాక, కాంగ్రెసు, ఇతర ప్రతిపక్ష పార్టీల శిబిరాలలోనూ ఈ విషయమై గుస గుసలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే క్వార్టర్సులోని ప్రతిగదిలోనూ చర్చ దీనిపైనే!

తమిళనాడు శాసనసభకు డిసెంబరు లేదా జనవరిలో ఎన్నికలు జరిగే అవకాశ ముంది. వన్నియార్ల ఆందోళన, ప్రభు త్వోద్యోగుల సమ్మెల సాకుచూపి అరాష్ట్ర గవర్నర్ ఇప్పటివరకు ఎన్నికలు వాయిదా వేస్తూవస్తున్నారు. ఇటీవం రాజీవ్‌గాంధి తరచు తమిళనాడులో పర్యటించడం, ఆయన సభలకు విశేష సంఖ్యలో జనం హాజరు కావడంతో, ఎన్నికలకు గడువు దగ్గరపడిందనే పరిశీలకులు భావిస్తున్నారు. నవంబరులో ఏ తేదినైనా ఎన్నికల నోటిఫి కేషన్ విడుదల కావచ్చునని ఎదురుచూస్తు న్నారు.

వీటితోపాటు మన అసెంబ్లీకి ఎన్ని కలు జరిపించాలనేది ముఖ్యమంత్రి తలంపు అని వదంతి. వట్టివదంతేకాదు. ఎన్టీ రామా రావు ప్రతిరోజూ సాయంత్రం గండిపేట కార్యాలయంలో గంటలతరబడి గడపడం వెనుక అంతర్యమిదేననికూడా చెప్తున్నారు. అసెంబ్లీ రద్దువిషయంలో ఆయనొక నిర్ణ యానికి వచ్చేశారని; రాష్ట్రవ్యాప్తంగా పార్టీవిజయావకాశాలపై సమీక్ష జరప దంతోపాటు, శాసనసభ టిక్కెట్ల పంప కానికై అభ్యర్థుల అన్వేషణకూడా మొదలు పెట్టారని చెప్తున్నారు. తంపూట ఛ విశ్లేషణద్వారా ప్రస్తుత ఎమ్మెల్యేల అర్హ తలను ఆయన అంచనా వేస్తున్నారట. పార్టీలోని ఇతరుల విషయమై సైతం తీవ్రమైన అధ్యయనం జరుగుతున్నదని పరిశీలకుల భావన.

ఈసారి ఎన్నికలలో అధికశాతం

> హైదరాబాదు
> వృత్తాంతం

టిక్కెట్లు ఎన్టీఆర్ అభిమాన సంఘాల సభ్యులు; రాజకీయాలకు కొత్తగా వచ్చిన యువకులకు ఇవ్వనున్నారని ఒకఊహ.

అసలింత అర్ధాంతరంగా అసెంబ్లీ రద్దు తలపెట్టడానికి కారణమేమిటి? వచ్చే జన వరి తర్వాత ఎప్పుడైనా ప్రధాని రాజీవ్ గాంధి పార్లమెంట్‌ను రద్దుచేసి ఎన్నికలు ప్రకటించే అవకాశముందని ఎన్టీఆర్ అంచనా! అందువల్ల, వాటికంటె ముందు అసెంబ్లీ ఎన్నికలు జరిగిపోతే ఆంధ్ర దేశంలో తన పలుకుబడి, తనకున్న ప్రజా దరణను నేషనల్ ఫ్రంట్ నాయకులకు ప్రదర్శించి చూపవచ్చునని, ఈ ఎన్నిక లలో తన ఘనవిజయం చూసిన తర్వాత, ఆ ఎన్నికల టిక్కెట్ల పంపకం తదితరా లలో తన మాటకు ఎదురు వుండదని ఎన్టీ ఆర్ ఆలోచన అట.

దానితోపాటు రాష్ట్రంలో తెలుగుదేశం పరిస్థితిపై తనకూ ఒక తాజా అంచనా ఏర్పడుతుందని; పార్లమెంట్‌కు తనకు నచ్చినవారికే టిక్కెట్లు ఇచ్చే అవకాశం కల్గుతుందని ఆయన భావిస్తున్నాడట.

ఇప్పుడు ఎన్నికలు జరిపించేయడం వల్ల, పార్లమెంట్ ఎన్నికలకు దేశవ్యాప్తంగా ప్రచారంచేయడానికి తగిన వ్యవధి, వసతి ఏర్పడుతాయన్నది మరొక అనుకూలత. కాని రాష్ట్ర ఎన్నికలలో అదృష్టం తారు మారైతే దేశరాజకీయాలలోకి అడుగుపెట్టే అవకాశమే లేకుండాపోతుందన్న భయం తెలుగుదేశం వర్గాలలో కనిపిస్తూంది. అయితే ఎన్టీఆర్ మాత్రం తన అరుకోట్ల ఆంధ్రులు తననంత 'మోసం' చేయరని, ఎప్పుడు ఎన్నికలుపెట్టినా తెలుగుదేశం తిరుగులేని విజయం సాధిస్తుందని దృఢంగా విశ్వసిస్తున్నారు. ఆ ధైర్యమే ఆయన్ను అసెంబ్లీ రద్దుకు పురికొల్పుతున్నది!

మధ్యంతర ఎన్నికల వదంతులు వ్యాప్తి చెందుతుండడంతో పలువురు ఎమ్మెల్యేలు తమ భవిష్యత్ ఏమిటని దిగులుపడు తున్నారు.

★


మద్రాసు నగరంలో ఆంధ్ర రుచుల పంటలు పండించి మీకు విందులు అందించిన
హోటల్ నిర్మల ఏ/సి యాజమాన్యాన త్వరలో ప్రారంభం



## హోటల్ నిర్మల-దక్షిణ్

( లగ్జరి లాడ్జింగ్ అండ్ బోర్డింగ్ )

మద్రాసు నగరనడిబొడ్డున - మౌంటురోడ్డు - ఉమ్మిడియార్ షాపింగ్ సెంటరు నందు
డబుల్ రూములు, ఏ. సి. డబుల్ రూములు, ఏ. సి. డీలక్స్ రూములు, సూట్లు,
అనేక అత్యాధునిక వసతులతో - అంకితభావం కలిగిన సేవలతో-

మీ జేబుకు నొప్పి కలిగించని రేట్లతో !

ఏ. సి. డీలక్సు వెజిటేరియన్ రెస్టారెంటు, పర్మిట్ రూము, చైనీస్ రూము సహితం।

ప్రమోటర్సు :- డబ్ల్యు. యల్. మారియన్ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్, 811 అన్నాసలై, మద్రాసు - 2

ఆర్థిక - నైతిక శక్తులు సమకూర్చిన మా బ్యాంకర్లు ఆంధ్రబ్యాంకు, ఆర్. ఆర్. స్ప్రిట్, నెల్లూరువారి సౌజన్యంతో

భవదీయుడు
పోలంరెడ్డి ఈశ్వరరెడ్డి

# ప్రతిపక్షాల ర్యాలి

(5వ పేజీ తరువాయి)

పి. ఉపేంద్ర, మంత్రులు జానారెడ్డి, మోహనరెడ్డి, సి. పి. ఎం. బాలగంగాధర రావు, బి. జె. పి. వెంకయ్యనాయుడు, జనతా బాజుల్‌రెడ్డి, స్థానికంగా ఉప్రవ వేర్కూరు శ్రీగా నారసింహారెడ్డి, వై.ఎస్.ఆర్, కొండపనాయుడు, ఎం. సి. జక్కా వెంకయ్య, రామనారాయణరెడ్డి, దుర్గా ప్రసాద్, సాయిష్ణ యాదేంద్ర; మునిసిపల్ చేర్మన్ టి. రమేష్‌రెడ్డి తదితరులంగల నాయకబృందమంతా పాల్గొన్నది.

కృష్ణాపురి రూపంలోని ఎన్టీ ఆర్ కటౌట్ ముందు నడుస్తుండే పత్రిగా అలంకరించిన ట్రాక్టర్‌లో తెలుగు నాయకుల భుజాల సందులోనుంచి తన ముఖాలను ప్రజలకు చూపించవలసిన దుర్గతి బాలగంగాధర రావుకు, వెంకయ్యనాయుడుకు పట్టే. ఇక వారి పార్టీలంపై జాలికర్గదా చెప్పండి!

ఉపన్యాసాం సారమంతా ఎన్టీ ఆర్ స్తుతి, రాజీవ్‌గాంధి నిందలే! పత్రుటొక్కాటకం సంగతి సరే. బాలగంగాధరరావు కూడా ఎన్టీ ఆర్‌ను మించిన పేదం పక్షపాతి లేనన్నట్లు ప్రసంగించారు. రాజీవ్‌గాంధి గద్దెదిగాలని వినాదమివ్వమని ఆయన కోరితే, ముందు నిల్చువున్న సి. పి. ఎం. కార్యకర్తలు పలిమంచితప్ప, మరెవ్వరూ నోరుతెరవలేదు. వెంకయ్యనాయుడు రాజీవ్‌గాంధి భార్య సోనియాపై వ్యంగోక్తులు విసురుతుంటే. పత్రికలు అర్థంపని, రాజకీయాలు మాట్లాడమని కేకలు వేశారు. రైతుకూలిరాజ్యం, గ్రామస్వరాజ్యం రావాలంటే కాంగ్రెస్ గద్దెదిగాలని కోరారు మంత్రి శ్రీ జానారెడ్డి. రాష్ట్రంలో అరేళ్ళ నుంచి కాంగ్రెస్‌గద్దెదిగివున్నా ఆస్వరాజ్యం ఎందుకురాలేదో చెప్పలేదు మంత్రిగారు.

ఉపేంద్ర తన కల్పనలతో ఢిల్లీ సంఘటనను వర్ణించారు. మరో మంత్రి మోహనరెడ్డి, ముఖ్యమంత్రి దగ్గర తమకు చేరే చనువుందని చెప్పుతున్నారు. (నటన్ అని పోజాలో దీవెన లందుకున్నది ఈయనే ననుకుంటాను) ★

## విమల

(6వ పేజీ తరువాయి)

బులు'అరపరలు ఉసురుతగిలే పొరపాటు పనికి పాల్పడరని భావిస్తాము. ఏమైనా కట్నందావులు ఎక్కువైపోతున్నాయి. పత్రిగా కళకళమంటూ పది కాలాలపాటు జీవితాలు గడపవలసిన అనవడువులు కర్తల చేతిలో బలైపోతున్నారు. భార్యను భరించవలసిన భర్త అమెపాలిట మృత్యువవుతున్నారు. అన్న చెల్లులున్న తల్లిదండ్రులు జీవితాంతం కుమిలిపోవలసిన దౌర్భాగ్యకాలం దాపురించింది. వరకట్న దావులకు సంబంధించి మామూలుకేసులురావు, పురికొసవంటిదేదైనా వేయబడితేతప్ప వివాహిత యువతుల ప్రాణాలకు రక్షణలేదు.

అనికేపల్లిలో రెండేళ్ళ క్రితం బిట్ట మూరు ఇంద్రసేన (30) అనే వివాహిత యువతి విషప్రయోగంతో అసువులుబాసిన విషయం పాఠకులకు గుర్తుండే వుంటుంది. ★

## జనవాణి

(8వ పేజీ తరువాయి)

అవకాశం కల్పించాలి. ఈ విషయంలో దీనికి సంబంధించిన ఉన్నతాధికారులు వెంటనే తగిన చర్యలు గైకొనాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

కోవూరు -బి. వెంకటసుబ్బయ్య

### ఈ రోడ్డుగతి ఇంతేనా?

రాజుపాళెం నుంచి బుచ్చిరెడ్డిపాళెం వరకు వున్నరోడ్డు గుంటలు మిట్టలుగా తయారైంది. మరీ ఎల్లాయపాళెం రోడ్డు సంగతి చెప్పలేన్నదు. వరకు నిర్లక్ష్యంగా వుంది. ఈ రోడ్డుమీద ట్రాఫిక్ చాలా ఎక్కువగా వుంటుంది. గుంటల్లో అక్కడక్కడ కాసిన్ని రాళ్ళుపోసి అలంకరించినంత మాత్రాన సరిపోదు. ట్రాఫిక్ ఎక్కువగా వుండే ఈ రోడ్డుకు పూర్తిగా లారు వేసి బాగుచేయించనిదే ప్రయోజనం లేదు. రిపేర్లకు దబ్బు దండగ. అధికారులు గమనించాలి!

-కొడవలూరు శ్రీనివాసులు
నార్తురాజుపాళెం

### మా వూళ్ళలో కరెంటు లేదు!

మావూళ్లో కరెంటు సరఫరా పరిస్థితి చాల అధ్వాన్నంగావుంది. కరెంటు కోత తొలగించిన తర్వాతకూడా పరిస్థితిలో ఏ మాత్రం మార్పురాలేదు. ప్రతిదినం మూడు, నాలుగు గంటలపైగా కరెంటు పోతుంటుంది. ఒక్కోసారి రాత్రిళ్లు పూర్తిగా కరెంటు వుండడమేలేదు. ఇందువల్ల వినియోగదారులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. మా చుట్టుప్రక్కల వూళ్ళలోకూడా కరెంటు పరిస్థితి ఇలాగే వుంది.

ఈ అబందర విషయం అధికార్లదు దృష్టికి పంపినా చెవిటికి శంఖం ఊదినట్లే వుంటుంది. ఉన్నతాధికారులైనా జోక్యం చేసుకుని సరిదిద్దడం అవసరం.

జొన్నవాడ -ఎస్.వి.ఎస్. రావు

### సూళ్ళూరుపేటకు శ్మశానం కావాలి

అత్యధిక జనాభా గల్గిన సూళ్ళూరుపేటలో శ్మశానం దాల హీనస్థితిలోవుంది. ఒకప్పుడు ఇది ఎంతో విశాలంగా ముళ్ళకంచెతో వుండేది. ఇప్పుడు ఈ స్థలంలో చాలాభాగం బైపాస్‌రోడ్డు ఆక్రమించుకొంది. మిగిలిన భాగంలో పంచాయతీవారు చెత్తపోస్తున్నారు. అందువల్ల రాలినంత శ్మశానం లేక వున్నది చాలా ఇరుకుగా ముళ్ళచెట్లతో నిండిపోయివుంది. కనుక తత్సంబంధిత అధికారులు తగిన శ్రద్ధ వహించి, మరొకచోట అనుకూలమైన స్థలాన్ని శ్మశానానికి కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

కాళహస్తి సుబ్రహ్మణ్యం
సూళ్ళూరుపేట


**జమీన్ రైతు చందా**

| | |
|---|---|
| సంవత్సరం చందా | రూ. 50-00 |
| ఆరు నెలలకు | ,, 26-00 |

విడిప్రతి ఒక్కరూపాయి



## అందమైన క్యాలండర్లు అచ్చవుతున్నాయి-
## ఆర్డర్లివ్వడానికి అందరికంటే ముందు రండి!

వాణి ప్రింటింగ్ వర్క్సు నెల్లూరు, 524 001, Phone: Off: 5550, Res: 5815

| శ్రీ విభవనామ సంవత్సర మార్గశిర బహుళ ఆదివారం నుండి పుష్య బహుళ మంగళ వారము వరకు శాలి శక 1910 పుష్య మాసం 11 నుండి మాఘమాసం 11 వరకు | 1989 January జనవరి | | | తేది ఉ॥ అ॥<br>7 6-40 5-48<br>15 6-41 5-53<br>22 6-42 5-55 | |
|---|---|---|---|---|---|
| SUN ఆది | 1 | 8 | 15 | 22 | 29 |
| MON సోమ | 2 | 9 | 16 | 23 | 30 |
| TUE మంగళ | 3 | 10 | 17 | 24 | 31 |
| WED బుధ | 4 | 11 | 18 | 25 | పండుగలు<br>1 ఆంగ్ల సంవత్సరాది<br>3 సర్వ ఏకాదశి<br>6 మాసశివరాత్రి<br>7 అమావాస్య<br>10 ఉపాకర్మ<br>13 భోగి<br>14 సంక్రాంతి<br>15 కనుము<br>16 సావిత్రీ గౌరీవ్రతం<br>17 సర్వ ఏకాదశి<br>23 శ్రవణకార్తె<br>26 రిపబ్లిక్ డే<br>30 గాంధీజీ వర్ధంతి |
| THU గురు | 5 | 12 | 19 | 26 | |
| FRI శుక్ర | 6 | 13 | 20 | 27 | |
| SAT శని | 7 | 14 | 21 | 28 | ★ |

ఆంధ్రరాష్ట్రంలో ప్రప్రథమంగా కంప్యూటర్ ఫోటో కంపోజింగ్‌తో రూపొందించిన క్యాలెండర్ నమూనా

ప్రఖ్యాతిచెందిన జ్యోతిషశాస్త్ర పండితులు, పంచాంగ కర్తల పర్యవేక్షణలో తయారు చేసి, ఆంధ్రదేశంలో ప్రప్రథమంగా కంప్యూటర్ ఫోటో కంపోజింగ్‌తో రూపొందించి, అత్యాధునిక ఆటోమేటిక్ యంత్రాలపై 1989 సంవత్సరం

## పంచాంగం క్యాలెండర్లు

అందంగా, అధునాతనంగా అచ్చు వేస్తున్నాము. క్యాలెండర్ల తయారీలో ఐదేళ్ల అనుభవ ఫలితంగా అతి సరసమైన రేట్లకే సరఫరా చేస్తున్నాము. విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు, బ్యాంకు యాజమాన్యాలకు కోరిన రంగుల్లో, కోరిన సైజులలో సంస్థపేరు ముద్రించి మరీ అందజేస్తాము.

ఆర్డర్ల స్వీకరణ ప్రారంభ మైంది.

## వాణి ప్రింటర్స్

మధ్వపతివారివీధి-నెల్లూరు
ఫోన్ : 5550, 5815

## మంచి హోటల్ కోసమే మీరు ఎదురుచూస్తుంటే
## మీమనసుదోచే జంటహోటళ్లు అందిస్తున్నాం అందుకోండి

మనోజ్ఞ వాతావరణంలో
మనోల్లాస సేవలతో
మాంసాహార
మధురిమలతో
మిమ్మానందింపచేసే
మనోహర భోజననిలయం
'గురు'

# హోటల్ గురు A/c.

నాన్ వెజిటేరియన్ రెస్టారెంట్

## ఇంద్రధనుస్సు

ఓపెన్ ఎయిర్ రెస్టారెంట్
ట్రంక్ రోడ్ - నెల్లూరులో

**21-10-1988** శుక్రవారం
ఉదయం 8-30 గంటలకు

## శుభారంభం

నీలాకాశపు నీడలో
పచ్చగడ్డి పట్టుతివాచిపై
పరచిన సప్తవర్ణచిత్రం
నవరసాల సమ్మేళనం
ఇంద్రధనుస్సు

ఈ జంట భోజన మందిరాలు మీవే
ఈపాక కళాప్రాసాదాల ప్రారంభకులూమీరే

వెన్నెల ఐస్‌క్రీమ్స్ & హాట్ ఫుడ్స్ దీవెనలతో


# ప్రథమ వర్ధంతి

## డా॥ పి. శ్రీనివాసులురెడ్డి,
PAEDIATRICIAN.



జననం : 26-4-1943 మరణం : 23-10-87

నీతో వెన్నెలను
తీసుకు పోయావు
మాకు చీకటి మిగిల్చావు
నీతో వసంతాన్ని తీసుకు పోయావు
మాకు శిశిరం మిగిల్చావు

విషాదపు మేఘాలు
మా మనసుల్ని ఆక్రమించాయి

నీవు వెదజల్లిన
స్నేహార్ద్రహృదయాల్ని సౌరభాల్ని
అను దినము ఆస్వాదిస్తూ
నీ స్మృతుల నక్షత్రాల్ని
మా గుండెల్లో దాచుకుంటాం!

ఆర్ద్రిహృదయాలతో
తల్లి - వెంకటసుబ్బమ్మ
భార్య - డా॥ పద్మావతి
కుమార్తె - సమీర
కుమారుడు - హరీష్

Edited, Published & Printed by N. Dolend a Prasad at the Zamin Ryot Press, Nellore - 524001